


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

ఆంధ్రప్రదేశ్

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 | హైదరాబాద్ | సంపాదకులు బి. అనిల్ కుమార్ | ఆదివారం 9, మార్చి 2025 | హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

## రాష్ట్రానికి చంద్రబాబు ఓ బ్రాండ్

### చంద్రబాబు హయాంలో విశేష పురోగతి సాధించాం

అక్షర విజేత,ఢిల్లీ:



ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలు టీడీపీ శ్రేణుల్లో జోష్ ను నింపాయి. జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్ అడిగిన సమాధానాలిచ్చిన లోకేష్ తన తండ్రి చంద్రబాబు నాయుడి పరిపాలనను సమర్థిస్తూ, రాష్ట్రాభివృద్ధికి ఆయనే తగిన నాయకుడని స్పష్టం చేశారు.కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై, తెలంగాణకు హైదరాబాద్ ఉంటే.. ఏపీకి చంద్రబాబు ఉన్నారు అని లోకేష్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం రాష్ట్రానికి గొప్ప అవకాశమని ఆయన అన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో రాష్ట్రం టెక్నాలజీ, పారిశ్రామిక, ఐటీ రంగాల్లో విశేష పురోగతి సాధించిందని ఆయన గుర్తుచేశారు.చంద్రబాబు అనుభవం, దూరదృష్టి రాష్ట్ర భవిష్యత్తుకు కీలకమన్నారు. ప్రత్యేకంగా అమరావతి రాజధాని ప్రాజెక్టు, ఐటీ రంగంలో విజయాలు, విదేశీ పెట్టుబడులు ఆకర్షణ వంటి అంశాల్లో చంద్రబాబు చొరవతో రాష్ట్రానికి ఎంతో లాభం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు.గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మందకొడిగా సాగుతోందన్న విమర్శలు వస్తున్న తరుణంలో, చంద్రబాబు తిరిగి అధికారంలోకి రావడం రాష్ట్రానికి మేలు చేస్తుందని లోకేష్ విశ్వాసం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ తిరిగి అధికారంలోకి రావాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## కెఎల్‌యులో ఘనంగా ముగిసిన సురభి వేడుకలు



వివరాలు 4లో..



## మహిళల భాగస్వామ్యం లేకుండా ప్రగతి అసాధ్యం

- మహిళలలో శక్తి అపారం..
- విశ్వవిపణిలోనూ రాణించాలి..
- ముఖ్యమంత్రి చంద్రబాబు

అక్షర విజేత,మార్కాపురం

మహిళల భాగస్వామ్యం లేకుండా ప్రగతి అసాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో పురుషులతో సమానంగా మహిళల్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడం, రాష్ట్రాన్ని మహిళా పారిశ్రామికవేత్తల హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.మహిళా దినోత్సవ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. . ముందుగా స్వయం సహాయక బృందాలు నిర్వహించిన స్టాళ్లను పరిశీలించారు. బృందాల్లోని మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే అరటి వ్యర్థాలతో తయారు చేసిన టోపీని ధరించారు. పోలీసు శాఖ ఏర్పాటు చేసిన శక్తి యాప్‌ను చంద్రబాబు ప్రారంభించారు.

-మిగతా 2లో

## కూటమి ప్రభుత్వానికి మహిళా దినోత్సవం జరిపే అర్హత లేదు




- నవ మాసాల్లో కూటమి సర్కార్ నవ మోసాలను తెచ్చింది
  మాజీ మంత్రి ఆర్కే రోజా, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఫైర్
- తాడేపల్లి వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో
  మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి ఆర్కే రోజా, పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి
- మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను తుంగలో తొక్కారు
- కూటమి ప్రభుత్వాన్ని మహిళలు కూకటవేళ్ళతో పెకిలిస్తారు
- వైయస్ జగన్ హయాంలో నిజమైన మహిళా సాధికారిత
- అన్ని పథకాలు మహిళలకే అందించారు
  మాజీ మంత్రి ఆర్కే రోజా, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

వివరాలు 2లో..




## మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...

అక్షరవిజేత,భీమవరం:

శనివారం భీమవరం మండలం తుందుర్రు గ్రామంలోని లేస్ పార్క్ భవనంలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ల శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా భవనంలోని ప్రతి గదిని పరిశీలించి కుట్టు మిషన్ల శిక్షణ తరగతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళా దినోత్సవం రోజునే మహిళలు స్వసక్తిగా ఎదిగేందుకు ఆసరాగా నిలిచే కుట్టు మిషన్ శిక్షణా తరగతులను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడినప్పుడే కుటుంబం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను మహిళల కోసం ప్రవేశపెట్టడం జరిగిందని, పథకాల ప్రయోజనాలను తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈరోజు తుందుర్రులో 50 మంది మహిళలకు శిక్షణ ఇవ్వడానికి ప్రారంభించడం జరిగిందని, ఇలాగే జిల్లా వ్యాప్తంగా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణా తరగతులను ఏర్పాటు చేసి, శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టుమిషన్లను అందజేయడం జరుగుతుం

-మిగతా 2లో



వివరాలు 2లో..

## శ్రీస్వామి అమ్మవార్లకు వైభవంగా స్వర్ణరథోత్సవం

## శ్రామిక మహిళల హక్కుల సాధనకు పోరాటా లే మార్గం

### సిఐటియు గౌరవ అధ్యక్షురాలు మల్లిపూడి వెంకటలక్ష్మి

అక్షర విజేత, దేవరపల్లి



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా దేవరపల్లి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శనివారం శ్రామిక మహిళ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు తొర్లపాటి ఇందిరా అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఎం వెంకటలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న శ్రామిక మహిళల పట్ల ప్రభుత్వాలు చిన్న చూపు చూడడం తగదు అన్నారు కనీస వేతనాలు శ్రామిక మహిళలకు అమలు కావటం లేదన్నారు

-మిగతా 2లో

# మహిళల భాగస్వామ్యం లేకుండా ప్రగతి అసాధ్యం



దీంతోపాటు చేనేత రథాన్ని ప్రారంభించారు. గుర్రపుడెక్క, అరటి, కొబ్బరి వ్యర్థాలతో పీచు తయారీ ద్వారా మంచి ఆదాయం వస్తుందని సీఎం పేర్కొన్నారు. దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు మంచి నాణ్యత, బ్రాండింగ్ తీసుకురావాలన్నారు.ఇక మహిళల భద్రత కోసం, మహిళా రైడర్లని ప్రోత్సహిస్తూ, ప్రధాన నగరాల్లో 1,000 మంది మహిళా రైడర్లకు 760 ఈ-బైక్లు, 240 ఈ-ఆటోలు అందించే కార్యక్రమాన్నికూడా ఇక్కడ నుంచే ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాంలో పాల్గొన్న ర్యాపిడో మహిళా డ్రైవర్లను అభినందించారు.

**మహిళలలో శక్తి అపారం..**

అనంతరం జరిగిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, అపారమైన శక్తిసామర్థ్యాలను ప్రదర్శిస్తూ సంపాదనలో పురుషులను మించిపోతున్నారని తెలిపారు. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2023-24 ప్రకారం శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం గణనీయంగా పెరిగిందన్నారు. అందుకే మహిళల కోసం వర్క్ ఫ్రం హెూం (ఇంటి నుంచే పని) విధానాన్ని కూడా తీసుకువస్తున్నామని తెలిపారు. మహిళలు ఇంట్లో కూర్చునే మగవాళ్ల కంటే ఎక్కువ సంపాదించే పరిస్థితులను తీసుకువస్తామని తెలిపారు.

**విశ్వవిఫణిలోనూ రాణించాలి..**

మన మహిళలు విశ్వ విపణిపై రాణించాలని కోరారు.. ప్రతి ఒక్కరూ ఆర్థిక స్వావలంబన సాధించాలని అంటూ ఏడాదిలో లక్షమంది పారిశ్రామికవేత్తలు తయారవ్వాలనేది తమ లక్ష్యమన్నారు%ా%. రాష్ట్రంలో అన్ని రంగాల్లోనూ మహిళలు ముందంజలో ఉండాలని, ఆర్థిక శక్తిగా ఎదగాలనీ ఆయన అకాంక్షించారు., జాతీయ- అంతర్జాతీయ వేదికలపై మహిళలు సత్తా చాటాందేకు వీలుగా మహిళలకు అండదండలు అందించే పలు కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం అమలు చేయనుందని చెప్పారు.. దీనికోసం ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ప్రకటించారు.

**బేరమాడి భార్యకు చీరకొన్న చంద్రబాబు**

కాగా, ఈ పర్యటనలో భాగంగా డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. డ్వాక్రా మహిళలు తయారుచేసిన వస్తువులను పరిశీలించారు. ఓ చీరల స్టాల్ ను కూడా సందర్శించిన చంద్రబాబు తన అర్ధాంగి నారా భువనేశ్వరి కోసం ఓ పట్టుచీర కొనుగోలు చేశారు. ముందుగా ఎంతకు అమ్ముతున్నావమ్మా ఈ చీర? అంటూ స్టాల్ లో ఉన్న మహిళను చంద్రబాబు అడిగారు. అందుకు ఆ మహిళ బదులిస్తూ రూ.26,400 అని చెప్పింది. చివరికి చంద్రబాబు ఆ చీరను పలుసార్లు బేరమాడి చివరకు రూ.25 వేలకు కొనుగోలు చేశారు.

ఈ సందర్భంగా చంద్రబాబు స్టాల్లో మంగళగిరి పట్టుచీరలు కూడా ఉండడాన్ని ఆసక్తిగా పరిశీలించారు. షర్టు, పంచె, కండువా సెట్ ను కూడా పరిశీలించారు. తన కోసం షర్టు, పంచె, కండువాను కూడా కొనుగోలు చేశారు. అలాగే అక్కడ ఉన్న మహిళా వ్యాపారవేత్తలతో వ్యాపారం ఎలా సాగుతోందమ్మా? అని ఆరా తీశారు. పర్యావరణ హిత విధానంలో గుడ్డ సంచులు వాడుతుండడం పట్ల ఆ స్టాల్ వారిని చంద్రబాబు అభినందించారు.

## శ్రీస్వామి అమ్మవార్లకు వైభవంగా స్వర్ణరథోత్సవం



**అక్షరవిజేత, శ్రీశైలం :**

శ్రీశైలం మహాక్షేత్రం ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం శ్రీ స్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది.ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి.అనంతరం ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని నిర్వహించటం జరిగింది.సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు,అర్చకస్వాములు, వేదపండితులు, పలువిభాగాల అధికారులు,పర్యవేక్షకులు,శివసేవకులు,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ కార్యక్రమం

### రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కున్నత్తం మణి



**అక్షర విజేత కుప్పం**

చిత్తూరు జిల్లా కుప్పం మండలం చెక్కు నత్తం పంచాయతీ రైతు సేవ కేంద్రంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కు నత్తం మణి మాట్లాడుతూ... అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవం గా పిలిచేవారని అన్నారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తుందన్నారు. అనంతరం రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి చెక్కునత్తం మణి పంచాయితీలోని మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి, నాయకులు మునిరత్నం, తిమ్మప్ప, రాము, వెంకటాచలం, సంఘమిత్రలు కృష్ణప్ప, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## శ్రామిక మహిళల హక్కుల సాధనకు పోరాటా లే మార్గం

అతి తక్కువ వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్నారని కనీస వేతనం 26 వేల రూపాయలు స్కీం వర్కర్లకు అమలు చేయాలని డిమాండ్ చేశారు దేవరపల్లి పరిసర గ్రామాలలో జీడిపిక్కలు ఉలవటం పూతరేకులు తీయడం వంటి పనులలో ఇంటి వద్ద నుండి అత్యధిక మహిళలు పనిచేస్తున్నారని వారికి ఎటువంటి సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే ఈ రంగాల్లో పనిచేస్తున్న వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు ఐకెపి యానిమేటర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే స్వరూప రాణి సిఐటియు మండల కార్యదర్శి భగత్ రైతు సంఘం నాయకులు ఉండవల్లి కృష్ణారావు లు మాట్లాడారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం నాయకుడు దుగ్గిన మాణిక్యం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే రత్నాజీ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆయన పత్తి శ్రీనివాసరావు ఆశ వర్కర్ల శిర ఝాన్సీ రాపాక స్వర్ణ షేక్ హసీనా ఆకుల ప్రసన్న కే పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



దన్నారు.దీనికోసం బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీ, కాపు, ఈ డబ్ల్యూ ఎస్ వర్గాలకు చెందిన మహిళలు 4,569 మందికి శిక్షణను అందజేయడం జరుగుతుందని, దీని కొరకు రూ.11.42 కోట్లు నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి సుమారు 600 మంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆచంట, నరసాపురం, ఉండి నియోజకవర్గాల్లో 600 మంది చొప్పున, భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల్లో 650 మంది చొప్పున, పాలకొల్లు నియోజకవర్గంలో 819 మంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ తరగతులను నిర్వ హించి ఉచితంగా కుట్టు మిష న్లను అందజేయడం జరుగు తుందని

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...



తెలిపారు.పి4 సర్వే %ఁ% వర్క్ ఫ్రమ్ హెూమ్ సర్వే వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్అనంతరం అదే గ్రామంలో పేదరికంలో ఉన్న వారిని గుర్తించి వారి పేదరిక నిర్మూలనకు నిర్వహించే పి-4 సర్వే మరియు గ్రామాల్లో చదువుకున్న యువతీ యువకులకు గ్రామాల్లోనే ఉండి వర్క్ ఫ్రం హెూం చేయడానికి ఆసక్తి ఉన్న వారిని గుర్తించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉద్దేశించిన వర్క్ ఫ్రమ్ హెూమ్ సర్వేలను జిల్లా కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయం సిబ్బందికి సూచనలు జారీ చేశారు.



పి - 4 సర్వే చేసేటప్పుడు శ్రద్ధ పెట్టి చెయ్యాలని ఎటువంటి తప్పులు ఉండకూడదని అన్నారు. ఆదివారం కూడా సర్వే నిర్వహించాలన్నారు. రోజు తాను ఫీల్డ్ కి వచ్చి తనిఖీ చేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పుష్పలత, డి ఆర్ డి ఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, భీమవరం యం.పి.డి.ఓ శ్రీ గంగాధర్ రావు, గ్రామ సర్పంచ్ వీరస్వామి నాయుడు, ఉప సర్పంచ్ జాతీయ కిసాన్ మోర్చా స్టేట్ సెక్రటరీ తోట, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి మహిళా దినోత్సవం జరిపే అర్హత లేదు

**అక్షర విజేత ప్రతినిధి తాడేపల్లి...!**

నవ మాసాల్లో మహిళలకు నవ మోసాలను పరిచయం చేసిన కూటమి ప్రభుత్వానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిపే అర్హత లేదని మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణితో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఆకర్షణీయమైన హామీలతో మహిళలను నమ్మించి, అధికారంలోకి రాగానే పథకాల అమలులో వారికి మొండిచేయి చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ జగన్ పాలనలోనే మహిళలు నిజమైన సాధికారితను అందుకున్నారని అన్నారు. ఇంకా ఆమె ఏమన్నారంటే... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లో మహిళలు నరకాన్ని అనుభవిస్తున్నారు. ఈ రాష్ట్రంలో మహిళలు సంతోషంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంను జరుపుకోలేని స్థితిలో ఉన్నారు. వైయస్ జగన్ పాలనలో సామాజి కంగా, ఆర్థికంగా, రాజకీయంగా మహిళలు నిలదొక్కుకునే విధంగా వ్యవహరించారు. ఒక అన్నగా, తమ్ముడిగా, తండ్రిగా అందరి గుండెల్లో గుడి కట్టుకున్నారు. గత అయిదేళ్ళు మహిళలను మహరాణులుగా చూసుకున్నారు. ప్రతి పథకాన్ని మహిళ పేరుమీద ఇచ్చి ఆ ఇంట్లో మహిళ గౌరవాన్ని పెంచడమే కాకుండా మగవారితో సమానమైన స్థానం కల్పించారు. ఇళ్ళ స్థలాలు, పక్కాగృహాలు, చేయూత, ఆసరా,



అమ్మ ఒడి, సున్నా వడ్డీ, ఇలా అన్ని మహిళల పేరు మీద ఇచ్చారు. ఒక మహిళ బాగుంటే ఆ కుటుంబం బాగుంటుందనే నమ్మకంతో ఆయన ముందుకు వెళ్ళారు. నూరుశాతం మహిళలు కూడా దానిని సద్వినియోగం చేసుకున్నారు. రాజకీయంగా యాభైశాతం నామినేటెడ్ పోస్ట్ లు మహిళలకు కల్పించి, వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించారు.

**కూటమి పాలనలో భయం భయంగా బతుకుతున్నారు**

ఈ రోజు కూటమి పాలనలో మహిళలు భయం... భయంగా బతుకుతున్నారు. మహిళలపై వేధింపులకు పాల్పడుతున్నారు. మహిళా భద్రత కోసం జగన్ గారు దిశాయాప్, దిశా పోలీస్ స్టేషన్లు, మహిళా పోలీసులను తీసుకువచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసింది. సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్, హెూమంత్రి అనితకు మహిళలు అంటే గౌరవం, అభిమానం లేదు. చంద్రబాబు సీఎం అయిన తరువాత చంద్రన్న పగ... చంద్రన్న దగా... చంద్రన్న మోసం... తల్లికి పంగనామం.. నిరుద్యోగులకు వెన్నుపోటు... లతో పాలనను సాగిస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందరూ ఈ ప్రభుత్వం మహిళలకు మంచిని పంచేది కాదు... ముంచే ప్రభుత్వం అని చెబుతున్నారు. ఇటీవల చంద్రబాబు ఒక సమావేశంలో నేరుగా, పరోక్షంగా గానూ వైయస్ఆర్ సీపీ వారికి ఏ పనీ చేయవద్దని చెప్పారు. కానీ కూటమ ప్రభుత్వానికి ఓట్లు వేసిన మహిళలకు కూడా వారు ఏ పనీ చేయడం లేదు. సిగ్గులేకుండా కూటమి ప్రభుత్వం పచ్చ చానెల్స్ లో మహిళా సాధికారిత కోసం ఎంతో కృషి చేసినట్లు ప్రచారం చేసుకుంటోంది. ఈ రాష్ట్రంలో ప్రతి రోజూ సగటున డెబ్బై మంది మహిళలు, వృద్దులు, చిన్నపిల్లల మీద అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ఇదేనా మహిళా సాధికారిత అంటే? యాభైశాతం రిజర్వేషన్లు మహిళలకు ఎత్తేశారు. ఆరేళ్ళనుంచి అరవై ఏళ్ళ వరకు మహిళలను మోసం చేశారు. దాదాపు యాభై వేలకు పైగా బెల్ట్ షాప్ లు పెట్టి, ఆడవారి పసుపు కుంకుమలతో చెలగాటం ఆడుతున్నారు

**పవన్ కళ్యాణ్ మహిళా ద్రోహి**

డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్ గత అయిదేళ్ళు ఊగిపోతూ, అరుస్తూ మహిళల కోసం మాట్లాడారు. జగన్ గారి ప్రభుత్వంలో ముప్పై వేల మంది మహిళలు అక్రమ రవాణా అయ్యారని కేంద్ర నిఘా వర్గాలు చెప్పాయని అన్నారు. ఇప్పుడు కేంద్రంలో బాగస్వామిగా ఉన్నారు. ఆ ముప్పై వేల మందిని ఇళ్ళకు తీసుకు వచ్చేందుకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? మీ రాజకీయం కోసం ఆడబిడ్డలను అడ్డం పెట్టుకుని జగన్ గారిపైన దుష్ప్రచారం చేస్తారా? పవన్ కళ్యాణ్ ఒక మహిళా ద్రోహి. సుగాలి ప్రీతి కేసు విషయంలో ఆయన వ్యవహారశైలి చూస్తే ఆయనేంటో అందరికీ అర్థమవుతోంది. సుగాలి ప్రీతి తల్లి జనసేన సభ్యత్వం తీసుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అవుతోంది. ఆమెకు ఎందుకు అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదు. రాజకీయం కోసం వినియోగించుకుని, అవమానిస్తున్నారని సుగాలి ప్రీతి తల్లి పవన్ పై ఆరోపణలు చేయడం వాస్తవం కాదా? ఆనాడు మీరు డిమాండ్ చేసినట్లు ఎందుకు సీబీఐ విచారణకు కేంద్రంపై వత్తిడి తీసుకురావడం లేదు? మద్యం, గంజాయి వల్ల మహిళలపై వేధింపులు పెరుగుతున్నాయి. కుప్పంలో గంజాయి సాగు పెద్ద ఎత్తున జరుగుతోంది. సీఎం నివాసం ఉంటున్న గుంటూరు జిల్లా డగ్స్కు అడ్డగామారింది. హెూంమంత్రి అనిత నివాసం ఉంటున్న వైజాగ్ లో గంజాయి సాగు భారీగా జరుగుతోంది. ముందు వీటిని అరికట్టాలి.

**- మహిళలకు ఇచ్చిన హామీల అమలు ఏదీ?**

ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆగ్రహం

ఎన్నికలకు ముందు ఓట్ల కోసం కూటమ పార్టీలు మహిళలకు ఇచ్చిన హామీల అమలు ఏమయ్యిందని వైయస్ఆర్ సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ప్రశ్నించారు. మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో మహిళ భద్రతను కూటమి గాలికి వదిలేసింది. జగన్ గారి కంటే ఎక్కువ మేలు చేస్తామంటూ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించి, వాటిని ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రభుత్వం మహిళలను నిలువునా నట్టేట ముంచింది. మహాశక్తి పేరుతో పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఇప్పటి వరకు ఒక్క మహిళకు కూడా ఈ పథకం కింద మేలు జరగలేదు. ఉచిత బస్సు అంటూ పెద్ద ఎత్తున ఊదరగొట్టారు. రాష్ట్రంలోని అన్ని పుణ్యక్షేత్రాలు ఉచితంగా బస్సులో తిరగవచ్చంటూ ఊరించారు. ఎన్నికలకు ముందు పొరుగు రాష్ట్రాలను చూసి ఉచిత బస్సు హామీ ఇచ్చారు. ఆయా రాష్ట్రాల్లో వారు అధికారంలోకి రాగానే ఉచిత బస్సు ను అమలు చేస్తున్నారు. కానీ ఏపీలో మాత్రం హామీలు ఇవ్వడం, అధికారం లోకి రాగానే వాటిని విస్మరించడం అలవాటుగా మారింది. నిరుద్యోగులకు భృతి, ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పించకుండా మోసం చేశారు. బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ మహిళలకు యాభై ఏళ్ళకే పెన్షన్ అన్నారు. దానీ ఊసే లేదు. దేశ చరిత్రలోనే తొలిసారి డ్రాప్ అవుట్స్ ను ఆపేందుకు వైయస్ జగన్ గారు అమ్మ ఒడి అనే పథకాన్ని అమలు చేశారు. తల్లికి వందనం పేరుతో ఆ పథకాన్ని ప్రకటించిన ప్రభుత్వం కనీసం బడ్జెట్ లో అందుకు అవసరమైన నిధులను కూడా కేటాయించడం లేదు. రాష్ట్రంలో దాదాపు 83 లక్షల మంది పిల్లలు ఈ పథకం అమలు కోసం ఎదురుచూస్తున్నారు. చివరికి ఉద్యోగులకు, వాలంటీర్లను మోసం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది.

## ప్రజాశక్తి పాత్రికేయుని పరామర్శించిన సమీద సంస్థ సిబ్బంది



అక్షరవిజేత,అనంతగిరి :

అనంతగిరి మండలంలోని ప్రజాశక్తి పాత్రికేయులు జన్ని రామన్నకు కొద్దిరోజుల క్రితం కుడి చేతికి గాయం కావడంతో సమిద సంస్థ కార్యదర్శి డి వీరబాద్రరావు ఆధ్వర్యంలో శనివారం సమిధ సంస్థ సిబ్బంది ఆర్థిక సహాయం అందించారు.సమీద సంస్థ ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతంలోని పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్న విషయం విధితమే. గిరిజన ప్రాంతంలో ఆరోగ్య,వైద్య, మరియు విద్యా అభివృద్ధి లో కార్యక్రమంలో తమ సంస్థ ఎప్పుడు ముందుంటుందని సమీద సంస్థ కార్యదర్శి డి వీరబాద్రరావు తెలిపారు.ఈ కార్యక్రమం సమీద టిమ్ మెంబెర్స్ డి బుద్దురా రాజు. సింహాద్రి,ఎస్ అప్పలరాజు,ప్రసాద్, నాగు,కుమార్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## మెగా లోక్ అదాలత్ లో 177 కేసులు పరిష్కారం



అక్షరవిజేత,. చింతలపూడి:

మెగా లోక్ అదాలత్ లో 177 కేసులు పరిష్కారం చేయబడ్డాయి అని చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్. మధు బాబు తెలిపారు. చింతలపూడి జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు మాట్లాడుతూ పెండింగ్ కేసులు పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని సూచించారు.మెగా లోక్ అదాలత్ లో క్రిమినల్ సివిల్ బ్యాంక్ రికవరీ చెక్ బౌన్స్ బిఎస్ఎన్ఎల్ రికవరీ కుటుంబ తగాదాలు మనోవర్తి ప్రామిసరీ నోట్ కేసులు మొత్తం కలిపి 177కేసులు 9 సివిల్ కేసులు పరిష్కారం చేయబడ్డాయి అని తెలిపారు.చింతలపూడి ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ కు సంబంధించిన (23) కేసులలో, ఇతర కేసుల రికవరీ కలిపి మొత్తం 43 లక్షల 80 580, రూపాయలు అపరాధ రుసుమును చలానా ద్వారా గవర్నమెంట్ వారికి చెల్లించి , అన్ని కేసులను కాంపౌండ్ చేయబడినాట్లు తెలిపారు.అదే విధంగా రాజీ చేసుకునే వారు ప్రతి రోజు ఫ్రీ లోక్ అదాలత్ సెట్టింగ్స్ నిర్వహిస్తున్నారు కేసులు రాజీ చేసుకోవడం ద్వారా విలువైన సమయము డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. నాగేశ్వరరావు, ఏ పి పి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పౌష్టికాహారం పంపిణీ..



అక్షరవిజేత,అనంతగిరి :

అనంతగిరి స్థానిక సమిధ స్వచ్ఛంద సంస్థ సహకారంతో అనంతగిరి మండలములో గల కాశీపట్నం పంచాయతిల పరిధిలో గల పల్లంవలస,సారవని పాలెం, బంగారం పెట్ట, కొత్తూరు పంచాయతీ గంగవరం, దింసారాయి,అనంతగిరి పంచాయతీ పరిధిలో లక్ష్మీపురం, బీసుపురం, మరదగుడ,అనంతగిరి గ్రామాలలో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్,టేబుల్ బుక్స్,పెన్నులు,వేరుశెనక చక్కిలు,గుడ్ డే బిస్కెట్స్,సంతూర్ సబ్బులు సుమారు 540 మంది పిల్లలకు ఉచితంగా పంపిణీ చేయుట జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా సమిధ సంస్థ కార్యదర్శి అయిన డి. వీరభద్రరావు మాట్లాడుతూ కొంతమంది దాతల సహకారంతో గిరిజన పేద విద్యార్థులకు పంపిణీ చేయుట జరిగిందని అదేవిధంగా కార్యక్ర మం లో విద్యార్థులకు పౌష్టికాహారం ప్రాముఖ్యత మరియు ప్రభుత్వ పాఠశాలలో లభించు పౌష్టి కాహారం,అదేవిధంగా ఇంటివద్ద లభించే పదార్థములతో సులభంగా పౌష్టికాహారం తయారు చేసుకొని తీసుకోవాలి అని మరియు వేసవిలో వచ్చే అనారోగ్య సమస్యలనుండి తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు వ్యక్తి గత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత ముఖ్యంగా త్రాగునీరు మరగ కాచి త్రాగాలని సంస్థ సిబ్బంది పిల్లలకు అవగాహన కల్పించుట జరిగిందని తెలియజేశారు. కార్యక్రమం లో సమిధ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దీసరి బుద్ద రాజు సిబ్బంది జన్ని సింహాద్రి,స్వాభి అప్పలరాజు, పాంగి ప్రసాద్,కర్రీ నాగేశ్వరరావు,అశ్వని తదితరులు పాల్గొన్నారు.




## బ్రీత్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.. ఉచిత వైద్య శిబిరం






అక్షరవిజేత,భీమవరం:

బ్రీత్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బెన్ టెన్ హెల్త్స్ మెగా ఉచిత వైద్య శిబిరం భీమవరం గొల్లవానితిప్ప రోడ్ ప్రకాష్ నగర్ ప్రాథమిక పాఠ శాల ఆవరణంలో ట్రస్ట్ చైర్మన్ బత్తుల విజయకుమార్ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దళిత ఐక్యవేదిక స్టేట్ ప్రెసిడెంట్ గంటా సుందర్ కుమార్ ,రాజ్ ట్రస్ట్ అధినేత గంట రాజ్ కుమార్ ,భీమవరం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏలేటి న్యూటన్, గో సంరక్షణ అధ్యక్షులు సుంకర దాసు, మరియు ప్రముఖ న్యాయ వాదులు గంటా కిరణ్




బాబు, గంటా క్రాంతి కుమార్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సేవలు అందించిన ప్రముఖ షుగర్ మరియు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎం గోవింద్ బాబు ఎం బి బి ఎస్ శ్వేతా నర్సింగ్ హెూమ్, డాక్టర్ పి లక్ష్మి మౌనిక ఎం బి బి బి డి ఎన్ బి వేద చిల్డ్రన్స్ క్లినిక్, మరియు డాక్టర్ ఎస్ కృష్ణ దుర్గ ఎం బి బి ఎస్ యు పి హెచ్ బి పలుసుమూడి వారు వచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఇంచుమించు 300కు పైగా వచ్చిన వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగిన మందులను మరియు సిరప్ లను ట్రస్ట్ చైర్మన్ ఉచితంగా అందించారు .ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ గంట బేబీ మాబెల్ గిల్ హన్, ట్రెజరర్ గంట ఇందిరా ప్రియదర్శిని, డైరెక్టర్ రావూరి దుర్గారావు, మరియు గుజ్జుల నిరీక్షణ రావు, బందుల సునీల్ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

## భీమవరంలో 11సంవత్సరాల మైనర్ బాలిక అదృశ్యం



### చాకచక్యంగా కేసును చేదించిన భీమవరం రెండో పట్టణ పోలీస్ అధికారులు...

అక్షరవిజేత,భీమవరం:

భీమవరం లోని సతి నగర్, 36వ వార్త లో కరెంటు ఆఫీస్ దగ్గరలో నివాసం ఉంటున్న మజ్జి శ్రీను ఇద్దరు కుమార్తెలలో పెద్ద కుమార్తె వయస్సు 11 సం.లు అను ఆమె భీమవరం గాలి రామయ్య స్కూల్ నందు 5 వ తరగతి చదువుతూ, ది. 06.03.2025 వ తేదిన, మధ్యాహ్నం 3.30 గంటలకు తన తండ్రితో పాటు ఇంటికి వచ్చినట్లు,తండ్రి పని మీద బయటకు వెళి ఒక గంట తరు వాత ఇంటికి వచ్చి చూడగా తన పెద్ద కూతురు ఇంటి దగ్గర కనిపించకపోవడంతో చుట్టూ పక్కల వెతికినా అచూకి దొరకపోవడంతో భీమవరం 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ ఇవ్వగా, సదరు సంఘటనపై కేసు నమోదు చేసిన భీమవ రం 2 టౌన్ పోలీస్ వారు, పై అధికారుల ఆదేశాలతో కేసు ను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, సిసి కెమెరాలను, డ్రోన్ కెమెరాలను మరియు డాగ్ స్క్వాడ్ లను ఉపయోగిం చి తప్పిపోయిన బాలిక వెళ్ళిన మార్గాలను కనిపెట్టి, భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ నుండి చివరగా అదృశ్య మైనట్లు కనిపెట్టి, అనంతరం విజయవాడ రైల్వే పోలీస్ వారు ఒక గుర్తు తెలియని బాలికను రైల్వే స్టేషన్ లో గుర్తించి సంరక్షణ కొరకు ప్రజ్వల హెూం నందు సదరు బాలికను పంపినట్లు గుర్తించి వెంటనే భీమవరం 2 టౌన్ పోలీస్ వారు వెళ్లి సదరు బాలికను గుర్తించి. బాలిక ఇంటినుంచి వేలిపోవుటకు గల కారణాలను అడిగి తెలుసు కోగా, సదరు బాలిక తల్లి అప్పుడప్పుడు అమ్మాయి మీద కోపపడటం వల్ల అది మనసులో పెట్టుకుని, ది. 06.03.2025 మధ్యాహ్నం ఇంటో ఎవరు లేని సమయం లో స్కూల్ బాగ్ లో బట్టలు సర్దుకొని భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ కు వెళ్లి అక్కడ నుండి ట్రైన్ ఎక్కి విజయవాడ వెళ్లిపో యినట్లు చెప్పినది. అనంతరం సదరు బాలికను చెల్ వెల్ఫేర్ చైర్మన్ సమక్షం లో పాపకు మరియు వారి తలిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి ద్వారా ఆమె తల్లిదండ్రులకు అప్పగిం చటం జరిగింది.అయితే సదరు కేసును త్వరి తగతిన చేదిం చిన భీమవరం 2 టౌన్ ఇన్స్పె క్టర్ జీ. కాళిచ రణ్ ని, సబ్-ఇ న్స్పెక్టర్ ఎన్ఐఏ ఇశ్రాయేలుని మరియు వారి సిబ్బందిని భీమవరం డిఎస్పి మరియు పశ్చిమ గోదావరి జిల్లా సూప రింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారు అభినందించి వారికి రివార్డ్ అందించడం జరిగింది.

## ఉపాధి హామీ కూలీలకు నూరు శాతం పని దినాలను కచ్చితంగా కల్పించాలి

**ఎస్.సి, బిసి సబ్సిడీ లోన్లు పై సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించాలి...**
**ఫ్రీ ఫోల్డ్ సర్వే వేగవంతం చేయాలి..**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...**



అక్షరవిజేత,భీమవరం:

శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉపాధి హామీ, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు, ఫ్రీ ఫోల్డ్ సర్వే పై సంబంధిత శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రానున్న వేసవి లో ఉపాధి హామీ కూలీలకు వంద రోజులు పని కచ్చితంగా కల్పించాలని సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఉపాధి పనులు కల్పించడంలో గణపవరం, పాలకొల్లు, పోడూరు, పెంటపాడు, అత్తిలి మండలాలు ప్రగతిలో బాగా వెనుకబడిన ఉన్నాయని అన్నారు. జిల్లాలో అన్ని మండలాలకు సంబంధించి వేసవిలో ప్రతి గ్రామంలోనూ ఉపాధి హామీ కూలీలకు కచ్చితంగా పని కల్పించాలన్నారు. సమ్మర్ స్టోరేజ్, డ్రైన్లు ఇరిగేషన్ ఛానల్లో పని అవకాశాలు ఎక్కువ ఉంటాయని ఆ దిశగా సంబంధించిన టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించి ఉపాధి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాకు సంబంధించి ఎస్సీ, బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు కు అర్హులైన వారిని గుర్తించి నియోజకవర్గ మండల స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ప్రస్తుతం లాభ దాయకంగా ఉండే మార్గాలపై రుణాలు పొందేలా లబ్ధిదారుల కు అవగాహన కల్పించాలి అన్నారు.జిల్లాలో పేదరికంలో ఉన్న వారిని గుర్తించి వారి పేదరిక నిర్మూలనకు నిర్వహించే పి-4 సర్వే త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పి - 4 సర్వే చేసేటప్పుడు శ్రద్ధ పెట్టి చెయ్యాలని ఎటువంటి తప్పులు ఉండకూడదని అన్నారు. శని, ఆదివారములు రెండు రోజులు సర్వే నిర్వహించాలన్నారు. తాను కూడా ఫీల్డ్ కి వచ్చి తనిఖీ చేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు సూచించారు. గూగుల్ మీట్ సమావేశంలో డి ఆర్ డి ఎ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా ఏపీ డి.సుజాత, ఏపీ డి సి బి జి.కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.






# చంద్రబాబు, కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటేనే రాష్ట్రానికి, మహిళలకు మంచి భవిష్యత్ : మాజీమంత్రి ప్రత్తిపాటి





అక్షర విజేత చిలకలూరిపేట

– 2034 నాటికి చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం మరింత అధికమవుతుంది, వారి గళం అంతర్జాతీయ స్థాయిలో మార్మోగుతుంది : పుల్లారావు.

స్త్రీమూర్తులను అన్నిరంగాల్లో ముందుంచాలనే సదుద్దేశంతో, గొప్ప ఆలోచనలు చేస్తున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని, ఐటీ సహా అన్ని కీలక రంగాల్లో మహిళలకు సమాన భాగస్వామ్యం కల్పించాలన్నదే ఆయన సంకల్పమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మహిళాదినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు కృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యేలు అరవిందబాబు, బ్రహ్మారెడ్డి, టీటీడీ సభ్యులు జంగా కృష్ణమూర్తి, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ శ్రీనివాసరావు లతో కలిసి మాజీ మంత్రి ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి కీలక ఉపన్యాసం చేశారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలన్న గొప్పఆశయంతో చంద్రబాబు పనిచేస్తున్నారని, పారిశ్రామికవేత్తలుగా మహిళలే ముందు నిలవాలన్నది ఆయన కలని మాజీమంత్రి తెలిపారు. స్థానిక సంస్థల వరకే పరిమితమైన మహిళల ప్రాతినిధ్యం 2034 నాటికి చట్టసభల్లోనూ పెరగనుందన్నారు. ఆ సమయానికి చట్టసభల్లో వినిపించే మహిళల గళం అంతర్జాతీయ స్థాయిలో మార్మోగడం ఖాయమని పుల్లారావు అభిప్రాయపడ్డారు. ఆడబిడ్డను కన్న తల్లిదండ్రులు అదృష్టవంతులన్నది నా అభిప్రాయమన్న ప్రత్తిపాటి, చంద్రబాబు..కూటమిప్రభుత్వం ఉంటేనే రాష్ట్రానికి, మహిళలకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అధికారం దక్కితే చాలు.. అందినకాడికి దోచుకుందాము, ఆడబిడ్డల జీవితాలతో ఆడుకుందామనే వారి రాజకీయ విషప్రచారాన్ని మహిళలు ఎప్పటికీ నమ్మకూడదని పుల్లారావు సూచించారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి, మహిళలకు జరిగిన అన్యాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. రాష్ట్రంలో ఆడబిడ్డల జోలికొస్తే..అదే వారికి ఆఖరి రోజు అవుతుందని చంద్రబాబు చేసిన హెచ్చరికను మహిళలు గుర్తించాలన్నారు.

డ్వాక్రా మహిళలకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు క్యూ కడుతున్నాయని, ఆ సంఘాలకు అంత గుర్తింపు, మంచిపేరు రావడానికి కారణం చంద్రబాబేనని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ రంగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన మహిళల్ని సన్మానించిన నాయకులు, ప్రభుత్వం వారికి అందించిన నగదు ప్రోత్సాహకాన్ని స్వయంగా అందచేశారు.

## ఏలేశ్వరం మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక



అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:

పట్టణములోని స్థానిక బెరాకా ప్రార్థన మందిరంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం జరిగింది. ఫెలోషిప్ నూతన అధ్యక్షులుగా కుంపట్ల పాల్ ప్రసాద్,కార్యదర్శిగా సంపత్ ప్రభుదాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాస్టర్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులుగా జాన్ విల్సన్ బాబు,సంఘ ఫౌండర్ ఎస్ ఎలైజా, ఉపాధ్యక్షులుగా ఏబీవీ ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా పల్లి నిల్సన్, ట్రెజరర్ గా వాసా సామ్యేల్, జాయింట్ ట్రెజరర్ గా బొన్ కుమార్ పాల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కుంపట్ల పాల్ ప్రసాద్ మాట్లాడుతూ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని, అధ్యక్ష పదవి అంటే నాయకత్వం కాదని సంఘ సభ్యులు అందరితో కలిసి నిర్ణయం తీసుకుని ముందుకెళ్లడం జరుగుతుందని, మన క్రైస్తవ సోదరులపై జరుగుతున్న దాడులను సంఘ సభ్యులు అందరితో కలిసి పోరాడడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మిరాకిల్ మినిస్ట్రీ డైరెక్టర్ పి ప్రవీణ్ పాల్, జిల్లా నాయకులు జోసెఫ్ ఆంద్రూస్ ,రీజనల్ నాయకులు కే మణికుమార్,మహిళా నాయకులు సునీత పాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు యువత అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందించాలి



అక్షరవిజేత,భీమవరం:

మహిళలకు యువత అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిం చాలని అప్పుడే మహిళలు మరిన్ని విజయాలు సాధించ గలరని ప్రముఖ మహిళా వైద్యురాలు డాక్టర్ యిర్రంకి లక్ష్మీ పేర్కొన్నారు.అంత ర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినో త్సవం నిర్వహించారు. కార్య క్రమానికి ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. భువనేశ్వరి అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా ప్రము ఖ డాక్టర్ యిర్రంకి లక్ష్మీ మాట్లా డుతూ విద్యార్థినిలు ఏ టువంటి సమస్యలు వచ్చిన ఎదుర్కొని నాయకత్వ లక్షణాలు పెంపొందించు కోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి. మురళి కృష్ణంరాజు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం పోరాడిన వీర వనితల త్యాగాలను ఒకసారి గుర్తు చేసుకోవాలని కోరారు నాడు సుభాష్ చంద్రబోస్ వంటి పోరాట యోధులకు రక్షణగా మహిళలే ఉండే వార ని ఆయన గుర్తించేశారు. సొసై టీలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి అన్నారు. అన్ని రంగాలలో మహిళలు సగభాగంగా ఉన్నారని పేర్కొ న్నారు. కళాశాల స్థాయిలో విద్యార్థినిలలో ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించేం దుకు పలు కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎన్ లక్ష్మి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. భువ నేశ్వరి మాట్లాడుతూ మహి ళలు అన్ని విభాగాలలో కళాశాల స్థాయిలో కూడా కార్యక్రమాలలో ముందుం టున్నారని పేర్కొన్నారు. వీర వనితల జీవితాలే స్ఫూర్తిగా దేశవ్యాప్తంగా ఎందరో మహిళ లు ఎన్నో విజయాలు అందు కుంటున్నారని వారిని నేటి తరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థినిలకు నొక్కి చెప్పారు. కార్యక్రమం అనంతరం ప్రముఖ మహిళా వైద్యురాలిగా నిరంతరం వంద లాది మందికి వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ యిర్రంకి లక్ష్మిని మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా సత్కరించారు.

# మహిళలు చదువుకుంటేనే దేశాభివృద్ధి సాధ్యం

**మండలి చైర్మన్ మోషేన్ రాజు...**
**భీమవరం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలు**
**5 గురు మహిళలకు సత్కారం...**









అక్షరవిజేత,భీమవరం :

మహిళలు చదువుకుంటేనే దేశాభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు అన్నారు. భీమవరం అంకాల ఆర్ట్ అకాడమిలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షురాలు కోడే విజయమ్మ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల్లో మండలి చైర్మన్ మోషేన్ రాజు పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని, మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం బాగుంటుందని, కుటుంబాలు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్నారు. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అన్నారు. జిల్లా అధ్యక్షురాలు విజయమ్మ మాట్లాడుతూ మగవారితో సమానంగా మహిళలకు అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాలలో విజయం సాధిస్తారని అన్నారు. భారతదేశంలో మహిళలకు ఉన్న గౌరవం ప్రపంచంలో ఏ దేశంలో లేదన్నారు. అనంతరం 5 గురు మహిళలను సత్కరించారు. కార్య క్రమంలో కోడే యుగంధర్, కామన నాగేశ్వర రావు, గాదిరాజు రామరాజు, ఏఎస్ రాజు,చిగురుపాటి సందీప్, విప్పర్తి సత్యవేణి, చవ్వాకుల సత్యన్నారాయణ, బొమ్మిడి శాంతి, ఇంటి సత్యన్నారాయణ, డివిడి ప్రసాద్, పాలా రాంబాబు, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్‌యులో ఘనంగా ముగిసిన సురభి వేడుకలు

**సురభి వేడుకలలో సందడి చేసిన మ్యాడ్ స్క్వేర్-2, లైఫ్ సినిమాల బృందాలు.**
**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఎస్ పి చరణ్.**
**మ్యాడ్ స్క్వేర్ -2 చిత్ర బృందం...**



అక్షర విజేత వడ్డేశ్వరం.....!

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో గత రెండు రోజులుగా జరుగుతున్న సురభి-2025 వేడుకలు శనివారం నాడు ఘనంగా ముగిశాయి. తొలుత జరిగిన కార్యక్రమంలో బాగంగా మ్యాడ్ స్క్వేర్ చిత్ర బృందం, లైఫ్ చిత్రాల బృందాలు సందడి చేశాయి. మ్యాడ్ స్క్వేర్ సినిమా హీరో నరేన్ నితిన్, హీరోయిన్ ప్రియాంకా జ్వాలాకర్,సినిమా నిర్మాత హారిక, లైఫ్ సినిమా హీరో శ్రీహర్ష, తండ్రి పాత్ర చేసిన ఎస్ పి చరణ్, సినిమా డైరెక్టర్ పవన్ లు విద్యార్దులతో ముచ్చటించి అలరించారు. ప్రముఖ సినీ గాయకుడు, లైఫ్ సినిమా లో తండ్రి పాత్ర చేసిన ఎస్ పి చరణ్ మాట్లాడుతూ కుటుంబ కథతో చిత్రంగా తెరకెక్కిన లైఫ్ సినిమాను కుటుంబంతో కలిసి చూడవచ్చునని అన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో విడుదల కానున్న ఈ చిత్రంలో కళాశాలలో చదువుతున్న కొడుకుతో తండ్రికి ఉండే అనుబందాన్ని ప్రత్యేక కోణంలో చూపారని అన్నారు.

మ్యాడ్ స్క్వేర్ సినిమా హీరోలు రామ్, నరేన్ నితిన్, హీరోయిన్ ప్రియాంకా జ్వాలాకర్ లు మాట్లాడుతూ తాము నటించిన మొదటి సినిమా మ్యాడ్ -1 సినిమా ను ప్రేక్షకులు ఆదరించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ నెల 28న విడుదల కానున్న మ్యాడ్ స్క్వేర్ -2 సినిమాను అందరూ ఆదరించాలని కోరారు. సినిమా నిర్మాత హారిక మాట్లాడుతూ విద్యార్దుల పరీక్షల కారణంగా సినిమా విడుదలను ఈ నెల 28 వరకు ఆపినట్లు తెలిపారు. హాస్యంతో నిండిన మ్యాడ్ స్క్వేర్ -2 సినిమా అన్ని వర్గాల వారిని అలరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.శనివారం నాడు ముఖ్య అతిథిగా హాజరయిన మిస్సెస్ ఆసియా రితిక వినయ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాదిస్తున్నారని అన్నారు. విద్యా, ఉద్యోగాలలో మహిళలదే పై చేయి అని తెలిపారు. పురుషుల దీటుగా పోటీ పడుతున్న మహిళలందరికీ ఆమె అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మరో ముఖ్య అతిథిగా హాజరయిన ఇన్ఫోసిస్ ప్రాజెక్ట్ మేనేజర్ సురేష్ నర్రా మాట్లాడుతూ కెఎల్ వర్శిటీలో వంద శాతం ఉద్యోగాల కల్పన విద్యార్ధినీ, విద్యార్దులను ప్రయోజకులను చేయడమేనన్నారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో నైపుణ్యాలను అభ్యసించే వారికి మంచి అవకాశాలు ఉంటాయని అన్నారు.తెలుగు చలన చిత్ర దర్శకులు కరుణ కుమార్ మాట్లాడుతూ ఏ విద్యార్ధి అయినా పది వేల గంటల పాటు నిర్విరామంగా ఒకే కళపైన సాధన చేస్తే ఆ కళలో వారు నిపుణులు అవుతారని సూచించారు.కెఎల్ వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ మాట్లాడుతూ కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ వడ్డేశ్వరం లోని గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్ లో శుక్ర, శని వారాలు జరగుతున్న జాతీయ స్థాయి సురబి వేడుకలకు దేశ వ్యాప్తంగా ఆయా యూనివర్శిటీలు, కళాశాలలకు చెందిని విద్యార్దినీ, విద్యార్దులు తమ పేరులను నమోదు చేసుకుని ఈ వేడుకలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. తమ వర్శిటీలో స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ లో సుమారు 43 క్లబ్ లు ఉన్నాయన్నారు. ఆ క్లబ్ ల ద్వారా విద్యార్దులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు విద్యార్దులతో వినూత్న ప్రయోగాలను,చేయిస్తున్నామన్నారు. స్మార్ట్ విలేజ్ వంటి పలు సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్దులు గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పలు రకాల సమస్యలకు టెక్నాలజీని జోడించి పరిష్కారాలు తమ విద్యార్దులు చూపుతున్నారని అన్నారు. రానున్న కాలంలో స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ కార్యక్రమాలను విస్తృతం చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం 2023-2024 విద్యా సంవత్సరంలో చదువులో, క్రీడల్లో, ఎన్ సిసి, ఎన్ ఎస్ఎస్ విభాగాల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్దులకు, ఉత్తమ అద్యాపకులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో చాన్సులర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, సురబి చైర్ పర్సన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, డాక్టర్ హబీబుల్లా ఖాన్, కన్వీనర్లు పి. సాయి విజయ్, డాక్టర్ ఎం.సుమన్, డాక్టర్ వి. కృష్ణా రెడ్డి అన్ని విభాగాల డీన్లు, డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## హార్ట్ పేషంట్ కు రూ లక్ష 20 వేలు సహకారం



అక్షరవిజేత,భీమవరం :

ఆపదలో ఉన్నవారిని ఆదు కోవడం మానవత్వముని, తోటి వారికి సహాయం చేయ డంలోనే తృప్తి ఉంటుందని ప్రముఖ వైద్యులు డా పాలకో డేటి నిరుపమ అన్నారు. శని వారం భీమవరం పాల్కాన్ నెస్ట్ లో దేవతిలకుల మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు కాలపు సాయిలక్ష్మి ఆధ్వర్యం లో మహిళ దినోత్సవ వేడు కలను నిర్వహించి హార్ట్ పేషంట్ బాధితులు కుకునూరి రామ్ ప్రసాద్ కుటుంబ సభ్యు లకు రూ లక్ష 20 వేలు సహ కారం అందించారు. డా నిరు పమ మాట్లాడుతూ మహిళలు సమాజ సేవలో కూడా పాలు పంచుకోవడం గొప్ప విశేష మని, మహిళలు అన్ని రంగా ల్లోనూ ముందు ఉంటున్నారు అనడానికి ఈ సహకారమే నిదర్శనమని అన్నారు. గత మూడేళ్లుగా దేవతిలకుల సమాఖ్య సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అద్వితీ యమని అన్నారు. మహిళల కు ఆరోగ్య పరంగా ఎటువంటి సమస్యలు వచ్చిన వైద్యులను సంప్రదించాలని అన్నారు.సాయిలక్ష్మి మాట్లాడుతూ సాటిమనిషి ఆపదను అర్థం చేసుకుని సహకారం అందించిన సమాఖ్య సభ్యులు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర భీమవరం మహిళ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పేట డివిజన్ ఆఫీస్ నందుగా బాధ్యతలు స్వీకరించిన:వై. ఏడుకొండలు

అక్షర విజేత చిలకలూరిపేట



చిలకలూరిపేట లో విద్యుత్ శాఖ ఏడిఇ గా చేసిన వై. ఏడుకొండలు పదోన్నతిపై గుంటూరు టౌన్ 2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా,టిడ్కో గృహ సముదాయం వద్ద గల డివిజన్ ఆఫీస్ నందు బాధ్యతలు చేపట్టారు.చిలకలూరిపేట లో లోగడ లోవోల్టేజ్ సమస్యలను పరిష్కరించి ట్రాన్స్ఫార్మర్ లు ఎక్కడికక్కడ పెట్టించి ట్రాన్స్ఫార్మర్ల కొండలు గా పేరు తెచ్చుకున్నారు. టౌన్ లో ఇండోర్ సబ్ స్టేషన్స్ సుబ్బయ్య తోట, కృష్ణనగర్ సబ్ స్టేషన్స్ తిమ్మాపురం, అవిసాయపాలెం సబ్ స్టేషన్స్ పెట్టించుటకు అప్పటి మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు ద్వారా శాంక్షన్ చేయించారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



అక్షర విజేత కుప్పం

చిత్తూరు జిల్లా కుప్పం మండలంలోని కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని విమెన్ ఏంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మెడికల్ కళాశాల ఫార్మా కాలేజీ విభాగానికి చెందిన డాక్టర్ మోహన రూప, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఈ దినోత్సవం ప్రధానంగా లింగ వివక్షను తగ్గించడానికి, మహిళల సాధికారతను పెంచడానికి, సమాన అవకాశాలను కల్పించడానికి, ఆర్థిక రాజకీయ, సమానత్వాన్ని ప్రోత్సహించడానికి మహిళల దినోత్సవం నిర్వహించబడుతుందన్నారు . బీసీఎన్ విద్యాసంస్థల అధినేత మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళల దినోత్సవం 20వ శతాబ్దం ప్రారంభంలో కార్మిక ఉద్యమాల ఫలితంగా ఏర్పడిందని అన్నారు. కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ ఎం సునీల్ రాజ్ మాట్లాడుతూ సమాజంలో మహిళల స్థాయిని పెంచే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ప్రజలు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కరన్, ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ జి ఎన్ కోదండ రామయ్య, విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్స్ వి సత్యవాణి, జీకే జ్యోతి, పి ఆర్ ఓ ప్రవీణ్ కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణ వైద్య రంగంలో గొట్టుముక్కల గోపాల కృష్ణంరాజు సేవలు ఎనలేనివి



అక్షరవిజేత,భీమవరం :

వైద్య రంగంలో డా గోపాల కృష్ణం రాజు సేవలు ఎనలేని వని పలువురు వక్తలు అన్నారు. భీమవరం రెండో పట్టణంలో డా" గొట్టుముక్కల గోపాలకృష్ణంరాజు సంతాప సభ నిర్వహించారు. పట్టణం లోని పలువురు వైద్యులు, ప్రముఖులు గోపాలకృష్ణంరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు. డిఎ న్నార్ కళాశాల అధ్యక్ష, కార్య దర్శులు గోకరాజు వెంకట నరసింహరాజు, గాదిరాజు సత్యనారాయణ రాజు లు మాట్లాడుతూ గోపాల కృష్ణం రాజు తండ్రి న్యాయవాది రామభద్రరాజు విద్యారంగం నకు ఎన్నో సేవలు అందించార న్నారువైద్యులువిశ్వనాథరాజు, పిఆర్ కే వర్మ, కే గోపాలరాజు, డా కెవిఎల్ రాజు, డా పేరిచర్ల దేవన్ రాజు మాట్లాడుతూ అత్యంత ఆప్తుడు సన్నిహితు డిని కోల్పాయమని, అందరితో ఆప్యాయంగా పలకరించే వ్యక్తి అని, అందరికి మార్గదర్శకులు గోపాలకృష్ణంరాజు అని నివాళిలర్పించారు. కార్యక్ర మంలో మంతెన రామ్ కుమార్ రాజు, పేరిచర్ల లక్ష్మణవర్మ, వేగేశ్న బంగార్రాజు, వేగేశ్న సీతారామరాజు, కలిదిండి భాస్కరరాజు, మంతెన వర్మ, భూపతిరాజు బుజ్జిరాజు, వైద్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్.

అక్షర విజేత ఎడ్లపాడు



యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామ వాస్తవ్యులు ఘంటా శ్రీనివాసరావు కుమారుని వివాహం గురువారం సిరిపురంలో జరుగగా ఈరోజు వారి స్వగృహం నందు సత్యనారాయణ స్వామి వారి వ్రతం జరుగుచుండగా ఆ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులు నరేంద్ర-పవిత్ర లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్. ఈ కార్యక్రమంలో కొమ్మినేని కోటయ్య , ఘంటా రజనీకాంత్, చాగంటి శ్రీధర్,ఘంటా వెంకటేశ్వర్లు,గోగినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# అన్ని రంగాల్లో ప్రగతి పథంలో పయనించడం మహిళా శక్తికి నిదర్శనం

**స్త్రీ లేకపోతే సృష్టి లేదు.. , ఈ సృష్టికి మూలం స్త్రీ .. జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే అంజిబాబు**






అక్షరవిజేత,భీమవరం

లింగ సమానత్వం, పురుషుల తో సమానంగా వేతనం, గుర్తింపు, విలువ ఇవ్వాలన్నదే అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశమని, ఆర్థిక స్వాతంత్రం, స్వావలంబనే కాకుండా అన్ని రంగాల్లో మహిళలు ప్రగతి పథంలో పయనించడం మహిళా శక్తికి నిదర్శనమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం కాస్మోపాలిటిన్ క్లబ్ ఆడిటోరియంలో మహిళా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. తొలుత జ్యోతిని వెలిగించి ప్రార్థనాగీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళ విద్యావంతురాలైతే ఆ కుటుంబం మాత్రమే కాకుండా చుట్టు పక్కల సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయని, మహిళలు తమ కష్టాలను, సమస్యలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలన్నారు.ఒకప్పుడు ఇంటికి పరిమితమైన మహిళ ఈరోజు విద్య, వైద్య, క్రీడ రంగాలకే పరిమితం కాకుండా అంతరిక్ష యానం చేసే స్థాయికి మహిళలు ఎదిగారని అన్నారు.ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ స్త్రీ లేకపోతే సృష్టి లేదని, ఈ సృష్టికి మూలం స్త్రీ అని, మహిళలు ఎక్కడైతే గౌరవించబడతారో అక్కడ దేవతామూర్తులు నడియాడతారన్నారు. ఏ కార్యమైనా చేయగల శక్తి స్త్రీకి మాత్రమే ఉందని, ప్రతి ఒక్కరు విజయం వెనుక స్త్రీ శక్తి ఉంటుందని అన్నారు. భారత రాష్ట్రపతిగా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా ఒక మహిళలను ఎంపిక చేసుకోవడం ఎంత గొప్ప విషయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను అన్ని విధాల ప్రోత్సహిస్తూ ఆర్థికంగా బలపడేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి మాట్లాడుతూ దశాబ్దాల క్రితం మహిళలను పారిశ్రామిక రంగాలలో రోజుకు 18 గంటలు పని చేయించి శ్రమ దోపిడి జరిగేదని, మహిళలను హీనముగా చూసేవారని అన్నారు. రాష్ట్ర ఏపీ ఏఎస్ సిపిసి చైర్మన్ పీతల సుజాత మాట్లాడుతూ త్వరలో ఉచిత బస్సు సర్వీస్, అమ్మకు వందనం వంటి పథకాలను మహిళలకు అందజేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ఏపీ ఐఐసి చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ ఏ విషయంలోనూ మహిళలు తక్కువ కాదని, మన దేశంలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి వంటి పదవులతో పాటు జిల్లా కలెక్టర్ అనేక రంగాలలో మహిళలు అత్యున్నత పదవులను అధిరోహించి సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుణకుమారి, ట్రైనీ డిఎస్పి కె మానస తదితరులు ప్రసంగించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న మహిళా అధికారులకు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థలు, సోషల్ వర్కర్స్ సంబంధించిన వారిలో అత్యుత్తమ సేవలను అందించిన మహిళలను జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా సత్కరించి, మెమొంటోలను అందజేశారు. స్వయం సహాయ సంఘాలకు బ్యాంకు లింకేజి రుణాలుగా రూ.40 కోట్లు, 701 మంది స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి రుణాలుగా రూ 95.59 కోట్లు, పిఎం విశ్వకర్మ పథకం కింద రూ 75 లక్షలు, సహాయ సహకార సంఘాలకు రూ.15 కోట్లు నమునా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

తొలుత విద్యార్థులుచే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి.

# అవినీతి లేని పాలనను అందిస్తాం...

**అనుభవంతో పని చేస్తా .. అభివృద్ధికి కృషి చేస్తా..**
**నెలలో రెండు సార్లు పీఏసి సమావేశం...**
**పిఎసి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి భీమవరం వచ్చిన ఎమ్మెల్యే అంజిబాబుకు ఘన స్వాగతం పలికిన కూటమి నాయకులు...**







అక్షరవిజేత,భీమవరం :

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనపై ఉంచిన నమ్మ కాన్ని ఒమ్ము చేయకుండా చిత్తశుద్ధితో బాధ్యతలను నిర్వర్తిస్తానని, అవినీతి లేని పాలనను అందిస్తామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. పిఎసి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి భీమవరం వచ్చిన ఎమ్మెల్యే అంజిబాబు కు భీమవరం మండలం లోస రిలో కూటమి నాయకులు ఘన స్వాగతంపలికారు.బాణా సంచా కాల్పులతో భారీ కార్లతో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు స్వాగతం పలికారు. లోసరి నుంచి భీమవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరకు ర్యాలీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా పీఏసి చైర్మన్, ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో నాకు ఈ పీఏసి చైర్మన్ గా అవకాశం ఇచ్చారని, నెలకి రెండు సార్లు పిఏసి సమావేశాన్ని నిర్వహిస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అంజిబాబు గజమలతో సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

## పేట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

అక్షర విజేత చిలకలూరిపేట















పట్టణంలోని స్థానిక విశ్వనాధ దియటర్ ఆవరణలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు శుక్రవారం నాడు ఇఫ్తార్ విందునుఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలోఉపవాస దీక్షలు ఉంటున్న ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రార్థనలు చేశారు,ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ మాట్లాడుతూ రంజాన్ మాసం అత్యంత పవిత్రమైందనీ, ఈ మాసంలో ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఉండి సమాజం లో ప్రతి ఒక్కరినీ సుఖ సంతోషాలతో జీవించాలని అందరు ఐకమత్యం తో మెలగాలని సోదర భావంతో ఉండలని, ఆ అల్లాను వేడు కుంటారని అన్నారు, విశ్వమానవాళి శాంతికి రంజాన్ ప్రతీక అని వారు పేర్కొన్నారు.

# వేద స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**అక్షరవిజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట స్థానిక వేద పాఠశాలలో మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. పాఠశాల డైరెక్టర్ శ్రీ గిరి పెర్సీ స్వరూప మహిళా ఉపాధ్యాయులందరికి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు .ప్రముఖ కవి తెలిపినట్లుగా ఆడదే ఆధారం మన కథ అక్కడే ఆరంభం అన్నట్లుగా ,అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే దేశ పురోగతి సాధిస్తుందని అప్పుడే భారత దేశము అభివృద్ధి చెందిన దేశాలలో ఒకటిగా అవుతుందని అనడంలో ఎటువంటి అతిశయోక్తి కాదు .స్త్రీ సాధికారిక సాధించితేనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు .ఇంటికి దీపం ఇల్లాలు అన్నారు అంటే ఒక ఇంటిలో స్త్రీ చదువుకుంటే ఆ ఇల్లు మొత్తం విద్య సుగంధముతో నిలిచిపోతుంది. పూర్వము స్త్రీలు వంటగదికే పరిమితమైపోయారు. మరి ఈనాడు అన్ని రంగాలలో తనదైన ప్రతిభను చాటుతున్నారు .విద్యారంగంలో, సాహిత్య రంగంలో, క్రీడారంగంలో ,వైమానిక రంగంలో చలనచిత్ర రంగంలో, ఒకటేమిటి అన్నిటిలో తనదైన ముద్ర వేస్తున్నారు .ఒక్క మాటలో చెప్పాలంటే స్త్రీ లేనిదే ప్రపంచమే లేదు అని తెలియజేశారు. అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సత్యదీప్తి మహిళా ఉపాధ్యాయులందరుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ,మహిళలే మానవజాతి నిర్మాతలు, మహిళలు మార్గదర్శకులు, మహిళలే మానవత్వ నిర్మాతలు ,ఒక అమ్మగా, ఒక భార్యగా, ఒక చెల్లిగా, ఒక అత్తగా ,ఒక కోడలిగా అంతటా నేనే అన్నింట నేనే విస్తరించిన స్త్రీలు ప్రపంచ దిశా నిర్దేశకులు. స్వాతంత్ర ఉద్యమంలో మహిళల స్థానము అత్యున్నతమైనది .సరోజినీ నాయుడు ,దుర్గాబాయి లాంటి మహా వీరుల సరసన నిలిచిన స్వాతంత్ర నిర్మాతలు ఎందరో మరెందరో. ఇందిరా గాంధీ కల్పనా చావ్లా, సానియా మీర్జా ,సునీత భానుమతి రామకృష్ణ ,ఇలా చెప్పుకుంటూ పోతూ ఉంటే ఎందరో ఇంకెందరో మన జాతికి వన్నెతెచ్చిన మాణిక్యాలు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే మాటను అక్షర సత్యం చేసిన మదర్ తెరిసా, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ భార్య రమాబాయి తమ వంతు బాధ్యతలను నిర్వహించారు. బాల్య వివాహాలను ,సతీసహగమన వంటి దురాచారాలను నిర్మూలించినప్పటికీ నేడు వరకట్నసమస్య ఒక పెనుభూతముగా మారి మహిళలకు శాపముగా మారినది .వాటిని నిర్మూలించవలసిన ప్రభుత్వము నిర్లక్ష్య వైఖరిగా ఉన్నది .బాధ్యులైన వారిపై చట్టాలను కఠినంగా అమలు చేయడంలో విఫలమవుతున్నాయి. అనడంలో ఎటువంటి సందేహం లేదు .దిశ ,నిర్భయ ఇలాంటి చట్టాలు ఉన్నప్పటికీ స్త్రీలకు పూర్తి రక్షణ ఇవ్వలేకపోతున్నాయి. అంటే సమాజంలో స్త్రీలకు పూర్తి గౌరవాన్ని మనము



అందించలేకపోవడంలో విఫలమయ్యాము., అనడంలో ఎటువంటి సందేహం లేదు, అయితే దేశానికి వెన్నెముక రైతు అంటారు. అలాగే సమాజ అభివృద్ధికి గీటురాయి మహిళ అని అనడంలో తప్పేమీ కాదేమో అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ,వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి కోఆర్డినేటర్ రోహిణి మహిళ ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు



# మహిళలు ఎదిగేందుకు ఎన్నో ప్రోత్సహకాలు ఉన్నాయి ఉపయోగించుకొని ఎదగండి.



**అక్షరవిజేత ఆత్మకూరు:**

మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పీ.వేణుగోపాల్ వెల్లడి

ఆత్మకూరు పోలీస్ డివిజన్ కార్యాలయంలో డిఎస్పి వేణుగోపాల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులైన ఆర్టీసీ డిపో మేనేజర్ కరీమున్నీసా, పట్టణ వైద్యురాలు ఆస్మా, ప్రభుత్వ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ కమేశ్వరి మరియు పట్టణ మహిళా ప్రముఖులు మరియు ఆత్మకూరు సిఐ గంగాధర్, సంగం సిఐ వేమారెడ్డి, ఆత్మకూరు ఎస్ఐలు జిలాని, సాయి ప్రసాద్, పోలీస్ స్టేషన్ మరియు సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు..ఈ కార్యక్రమం సందర్భంగా మహిళల చేత భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.. అనంతరం మహిళ ప్రాముఖ్యత గురించి సభలో పాల్గొన్న అందరూ ప్రసంగించారు.. సమాజంలో ప్రతి ఒక్క కార్యక్రమంలో మహిళా ప్రాముఖ్యత ఎంతో ముఖ్యంగా సంతరించుకుందని మహిళలు ఎదిగేందుకు ఎన్నో ప్రోత్సహకాలు ఉన్నాయి వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు.. మహిళా పోలీస్ సిబ్బంది ఘనంగా సత్కరించి బహుమతులు అందించారు.. కార్యక్రమం పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్టేషన్ నందు భోజనాలు భోజన సదుపాయం నిర్వహించారు.. సమాజంలో మహిళల పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చ




# ప్రభుత్వ విప్ యనమల దివ్య ప్రజా దర్బార్



## ఫస్ట్ గ్రీవెన్స్ కు విశేష స్పందన



**అక్షర విజేత కోటనందూరు**

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని నియోజకవర్గాన్ని ప్రగతి పథం వైపు నడిపిస్తున్న ఎమ్మెల్యే యనమల దివ్య వివక్షత లేని సుపరిపాలనతో ఆంధ్రప్రదేశ్ లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పని చేస్తున్నారు.మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలపై అవగతం చేసుకున్న యనమల దివ్య కూటమి 9 నెలల పాలనలో ఆగ్రామమూ ఈగ్రామమూ అని చూడకుండా అభివృద్ధి పనులకు నిధులు ఇప్పించారు. ఇకపై మీ సమస్యకు పరిష్కార మార్గం చూపించే బాధ్యతను భుజాన వేసుకున్న ఎమ్మెల్యే ఆదిశగా కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు.ఈనేపథ్యంలో తేటగుంట క్యాంప్ కార్యాలయంలో ఇవాళ ప్రజా దర్బార్ కు శ్రీకారం చుట్టారూ ఎమ్మెల్యే యనమల దివ్య. ఫస్ట్ గ్రీవెన్స్ కే ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట వరుకూ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రజా దర్బార్ నిర్వహించారు.తొండంగి, తుని, కోటనందూరు మండలాలతో పాటు తుని టౌన్ నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించిన యపమల దివ్య కొన్నింటికి అక్కడిక్కడే పరిష్కరించగా మిగిలిన సమస్యలపై అఖ్కడున్న అధికారులకు సంబందిత సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.పరిష్కారం కాని సమస్య అంటూ ఏదీ ఉండకూడదని మండల అధికారుల పరిధిలో ఉండే సమస్యలను పరిష్కరించాలని జిల్లా స్థాయికి వెళ్ళే సమస్యలపై సంబందిత అధికారులతో చర్చిస్తానని ఎమ్మెల్యే చెప్పారు.ఇవాళ వచ్చిన ప్రభుత్వ పరమైన వ్యక్తిగత సమస్యలు చాలా వరకు పరిష్కారం అయ్యారు.

# రాజాధిరాజా వాహనంపై నరసింహుడు

**అక్షర విజేత ప్రతినిధి మంగళగిరి....!**



శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజైన శనివారం స్వామివారు రాజాధిరాజా వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత అర్చక స్వాములు స్వామివారి ఉత్సవ మూర్తులను వాహనంపై అధిష్టింప చేసి రంగు రంగు పూలమాలు, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు ఆ విద్యుత్ కాంతుల మధ్య పెండ్లి కుమారుడైన నరసింహుడు దేదీప్యమనంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవస్థానం ప్రధాన అర్చకులు దివి అనంతపద్మనాభచార్యులు, మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, అర్చక బృందం పూజలు నిర్వహించారు. ఉత్సవ విశిష్టతను శ్రీనివాస దీక్షితులు వివరించారు. 14 లోకములకు అధిపతి లోకనాథుడని ఆయన సార్వభౌమత్వాన్ని అంగీకరించి శిరస్సు వంచి వినమ్రత దాసోహం సమర్పించిన వారి అందరిని కరుణించేటటువంటి భక్త సంరక్షకుడు స్వామి అన్నారు. దీనజన బంధువు భక్తజన సంరక్షణ కంకణ బద్ధుడై రాజాధిరాజ వాహనారూడుడై దర్శనం ఇస్తారన్నారు. ఉత్సవాన్ని దర్శించిన వారందరూ సుఖసంతోషాలతో వెలుగొందుతారన్నారు. గ్రామోత్సవం దేవస్థానం వద్ద నుంచి ప్రారంభమై మెయిన్ బజార్, సాదు సోడా సెంటర్, పూల మార్కెట్ సెంటర్ మీదుగా మిద్దె సెంటర్ వరకు సాగింది. విచిత్ర వేషధారణలు, బాణాసంచా పేలుళ్లు, మేళతాళాలు, కనక తప్పట్లు మధ్య ఉత్సవం నిర్వహించారు. ఆయా సెంటర్లలో భక్తులు పెద్ద సంఖ్యల హాజరై స్వామివార్లను దర్శించుకుని, టెంకాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఉత్సవానికి పెదపాలెంకు చెందిన పెమ్మసాని శైలేంద్ర కైంకర్యపరులుగా వ్యవహరించారు. దేవస్థాన సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి అన్నపురెడ్డి రామకోటి రెడ్డి పర్యవేక్షించారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం...



## శ్రీలక్ష్మీప్రసన్న ఫుడ్ ప్రాడక్ట్స్ పరిశ్రమ వద్ద ఘనంగా!

**అక్షర విజేత కోటనందూరు.**

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండలం శృంగవరం గ్రామంలో శ్రీలక్ష్మీప్రసన్న ఫుడ్ ప్రాడక్ట్స్ అధినేత, టీడీపీ సీనియర్ నాయకులు వెలగా వెంకట గంగాధర రంగనాయకులు కుమారుడు,టీడీపీ యువనేత వెలగా వెంకటకృష్ణారావు ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా మహిళా కార్మికులతో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర, తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ కోటనందూరు మాజీ ఎంపీపీ దొంతులూరు చిరంజీవి రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళల మధ్య కేక్ కట్ చేసి ఫ్యాక్టరీలో పని చేస్తున్న సీనియర్ మహిళలకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి సాలువ కప్పి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి ప్రసన్న ఫుడ్ ప్రాడక్ట్స్ అధినేత వెలగ వెంకట కృష్ణారావు మాట్లాడుతూ స్త్రీ మహాశక్తిగా ఒక తల్లిగా, ఒక చెల్లిగాకూతురుగా, భార్య గా అన్నింటికీ మించి ఓ పోరాట యోధురాలుగా, శక్తి యుక్తులు కలిగిన పోరాట నారీమణీ అని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈ ఫుడ్ ప్రాడక్ట్స్ పరిశ్రమ వల్ల నాతవరం మండలంలో ఎక్కువ కుటుంబాలు ఈ పరిశ్రమ మీద ఆధారపడి జీవనం సాగించేవారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో మారుతున్న పరిస్థితులను బట్టి యంత్రాల సహాయంతో ఇప్పుడు సుమారు 500 మంది మహిళలు ఉపాధి పొందుతున్నారన్నారు. 22 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలో గల మహిళలకు ఉపాధి ఇస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ కార్మికుల యొక్క మంచి చెడ్డలు చూస్తూ వారికి సహాయపడేవారు అని తెలియజేశారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో మహిళా దినోత్సవం జరుపుకోవడం హర్షణీయమని వారు పేర్కొన్నారు..



# అదుపుతప్పి విగ్రహాన్ని ఢీకొట్టిన కారు..

## ప్రయాణికులకు తీవ్ర గాయాలు

**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో**

నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై కండ్రిక సెంటర్ దగ్గర కారు అదుపుతప్పి ఎన్టీఆర్ విగ్రమును ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులకి గాయాలు కావడంతో 108 వాహనంలో క్షతగాత్రులను ఆత్మకూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సంఘటన స్థలానికి ఎస్సై శ్రీనివాసరావు చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

